
# పిల్లల సమగ్రాభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు

- ❑ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ❑ పిల్లలు అటవీ క్యాంప్, హైదరాబాద్ పర్యాటక ప్రాంతాల సందర్శనకు ప్లాన్ చేయాలి
- ❑ బాలల సదనంలో పిల్లలకు కంప్యూటర్ విద్య అందేలా చర్యలు
- ❑ బాలల సదనం పిల్లలతో ముచ్చటించిన జిల్లా కలెక్టర్


నవభూమి
జిల్లా అనుబంధం
14 మార్చి ,2025 శుక్రవారం పేజీలు:8
www.epaper.navabhoomi.in

**ఖమ్మం నవభూమి బ్యూరో, మార్చి 13:** బాలల సదనంలో ఉన్న పిల్లల సమగ్రాభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లో బాల సదనం పిల్లలతో ముచ్చటించారు. పిల్లలను క్యాంటీన్ కు తీసుకుని వెళ్లి స్వయంగా భోజనం, స్వీట్ వడ్డించి, వారితో కొంత సమయం ఆహ్లాదంగా గడిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ బాల సదనం పిల్లలు ఆహ్లాదకరమైన జీవనం కొనసాగేందుకు వీలుగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పిల్లలు ఇటీవలె వెళ్ళిన వండర్ లా అనుభవాలను కలెక్టర్







తెలుసుకున్నారు. పిల్లలతో కలిసి భవిష్యత్తులో అటవీ పర్యాటక ప్రాంతం సందర్శిద్దామని, గుడారాలు ఏర్పాటు చేసుకుని రాత్రంతా సరదాగా అక్కడే ఉండే విధంగా కార్యక్రమం ప్లాన్ చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. బాలల సదనంలో కంప్యూటర్లు ఏర్పాటు చేసుకొని పిల్లలకు ప్రాథమికంగా కోడింగ్ లాంగ్వేజ్, బ్రౌజింగ్, కెరియర్ గైడెన్స్ కు ఉపయోగపడే విధంగా చూడాలని కలెక్టర్ తెలిపారు. హైదరాబాద్ టూర్ లో భాగంగా టీ హబ్, టీ వర్క్స్, వీ హబ్ ను సందర్శించి పిల్లలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే. రామ్ గోపాల్ రెడ్డి, అడిషనల్ డి.ఆర్.డి.ఓ. నూరోద్దీన్, డిసిపియూ విష్ణు వందన, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్ బరి తెగింపు!

- ❑ కొక్కేలు వేసి విద్యుత్ వాడకం

**కొత్తగూడెం మార్చి 13 నవభూమి ప్రతినిధి:** లక్ష్మీదేవిపల్లి మండలంలోని అశోక్ నగర్ పంచాయతీలో దాదాపు రూ.కోటితో ఒక డ్రైన్ నిర్మిస్తున్నారు. ఇందుకు ఐరన్ రాడ్స్ కట్ చేసి బుట్ట కట్టి కాంక్రీట్ పోస్తారు. రాడ్ కటింగ్ కోసం విద్యుత్ అవసరం. ఇందుకు ఎటూ చేసేది ప్రభుత్వం పనే కదా నేరుగా లైన్ కు హుక్కులు వేసి వాడుకుంటే తప్పేముంది అనుకున్నాడో ఏమో. సదరు కాంట్రాక్టర్ వద్ద వర్కర్స్ నేరుగా మెయిన్ లైన్ కు వైర్లు వేసి రాడ్ కటింగ్ విద్యుత్ వాడుతున్నారు. గతంలో కూడా ఇలా చోరీ విద్యుత్ వాడుతుంటే విద్యుత్ శాఖ అధికారులు పట్టుకుని ఫైన్ వేశారు. మళ్ళీ రాడ్ కటింగ్ అవసరం అయినాప్పుడల్లా ఇలా లైన్ కు కొక్కేలు తగిలించివిద్యుత్ వాడుతున్నారు. విద్యుత్ శాఖ అంటే ఆ కాంట్రాక్టర్ కు లెక్కలేకుండా ఉంది. ఓ మాజీ ప్రజాప్రతినిధి కొక్కేలు వేసి విద్యుత్ వాడుకోమని చేప్పారట. ఇలా ఆ వర్కర్స్ ఇలా ఇష్టా రీతినా దొంగ కరెంట్ వాడుతున్నారు. బుధవారం రాడ్ ఇలా చోరీ విద్యుత్ కొక్కేలు వేసి వాడుతూ నవభూమి కెమెరా కు చిక్కారు. చూడాలి విద్యుత్ అధికారులు ఏం చర్యలు తీసుకుంటారో....ఇలా విద్యుత్ చోరీ చేస్తుంటే



ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులని పలువురు ప్రశ్నిస్తున్నారు. అలాగే రెండు వైర్లు కలిసిపోతే గృహోపకరణాలు కాలిపోతాయని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు



# ఉగాది నాటికి పూసుకుంట అభివృద్ధి పనులు పూర్తి చేయండి

- ❑ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





**కొత్తగూడెం/దమ్మపేట మార్చి 13 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం గణుగులపల్లి లో ఆయన స్వగృహంలో రైతులు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కాంగ్రెస్ నాయకులు తో బిజీబిజీగా గడిపారు. పలువురు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఉగాది నాటికి దమ్మపేట మండలం పూసుకుంట ప్రాంతాల్లో నిర్మిస్తున్న వంతెన నిర్మాణం పూర్తి కావాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

పూసుకుంటలో జరుగుతున్న అభివృద్ధి పనులపై కొయ్యల అచ్యుత రావును అడిగి వివరాలు తెలుసుకున్నారు. సత్తుపల్లి మండలాలకు చెందిన పలు రైతులు మంత్రిని కలిసి రవి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేయగా, స్పందించిన మంత్రి కొనుగోల కేంద్రాలు ఏర్పాటుకు హామీ ఇచ్చారు. సింగరేణి బంకర్ వల్ల కిష్టారంలో తమకు తీవ్ర నష్టం జరుగుతుందని, అనేకమంది అనారోగ్యం పాలై మృతి చెందుతున్నారని పలువురు కిష్టారం గ్రామస్తులు మంత్రి వద్ద ఆవేదన వ్యక్తం చేసి వినతి పత్రం అందజేశారు. వారి సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లి సింగరేణి అధికారులతో చర్చించి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. చర్ల మండలాలకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు మంత్రి తుమ్మలను మర్యాదపూర్వకంగా కలిశారు. అక్కడి వ్యవసాయ కమిటీ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడిగా ఇర్పా శ్రీనును నియమించడంతో మంత్రి తుమ్మలకు ఆ ప్రాంతవాసులు కృతజ్ఞతలు తెలిపి ఘనంగా సత్కరించారు. తమకు సీతారామ పరిహారం అందలేదని మొండి వర్ర రైతులు మంత్రికి వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమాలకు ముందు తుమ్మల వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి, పంటలను పరిశీలించారు. మంత్రిని కలిసిన వారిలో పామాయిల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆలపాటి రామచంద్ర ప్రసాద్, బండి భాస్కర్,దొడ్డ ప్రసాద్, కెవి సత్యనారాయణ, మన్యం అప్పారావు, కాసాని నాగ ప్రసాద్, ఎర్ర వసంతరావు, ఉడతనేని అప్పారావు, చెన్నకేశవరావు, రసూల్, జేష్ఠ సత్యనారాయణ చౌదరి, తదితరులు ఉన్నారు.


ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతుల వరదాయిని సీతారామ ప్రాజెక్ట్ 5




# కమిషనరేట్ పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు



**ఖమ్మం, క్రైం, నవభూమి, మార్చి 13:** హోలీ సందర్భంగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ ఆంక్షలు అమలులో వుంటాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. హోలీ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని రోడ్లపై ట్రాఫిక్కు అంతరాయం కలిగించిన, వాహనాలపై గుంపులు గుంపులుగా తిరుగుతూ పరిచయం లేని వ్యక్తులపై రంగులు జల్లడం, వాహనలపై వెళ్లేవారిపైనా వారి అనుమతి లేకుండా బలవంతంగా రంగులు చల్లిన, గొడవలు సృష్టించిన కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ముందస్తు చర్యలలో భాగంగా మార్చి 14 న ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఆంక్షాలు అమలులో వుంటాయని తెలిపారు. అదేవిధంగా హోలీ రోజున ప్రధాన కూడళ్ళతో పాటు సాగర్ కెనాల్, మున్నేరు, రిజర్వాయర్ల వద్ద పోలీస్ బందోబస్తు, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు.

**మద్యం దుకాణాలు, బార్లు బంద్**

హోలీ పండుగ సందర్భంగా శుక్రవారం మద్యం విక్రయాలపై నిషేధం విధిస్తూ పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాలు జారీ చేశారు. కమిషనరేట్ పరిధిలోని కల్లు దుకాణాలు, వైన్ షాపులు, బార్ అండ్ రెస్టారెంట్లలో శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 వరకు మద్యం అమ్మకాలు నిలిపివేయాలని సూచించారు. నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు

# అక్రమ అరెస్టులతో రైతు ఉద్యమాలను ఆపలేరు



**ములకలపల్లి మార్చి 13 నవభూమి:** ములకలపల్లి మండలంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కల్లూరి కిషోర్ మండల కేంద్రంలో సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక చట్టాలు, కార్పొరేట్, కంపెనీలకు అనుకూల విధానాలకు వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాద్ లో సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కమిటీ పిలుపులో భాగంగా హైదరాబాద్ సదస్సుకు వెళుతున్న రైతు నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయటం సారి కాదని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చారిత్రాత్మకమైన రైతాంగ పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం మూడు వ్యవసాయ చట్టాలను ఉపసంహరిస్తూ రైతులకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా రద్దు చేసిన మూడు చట్టాలను ప్రతిబింబించే విధంగా జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ ముసాయిదాలో కనీస మద్దతు ధరల చట్టం కానీ కొనుగోలుకు గ్యారెంటీ కాని లేదు అని రైతుల కోసం కాకుండా కార్పొరేట్ కంపెనీలకు వ్యవసాయ రంగాన్ని తాకడు పెట్టే విధంగా ఉందని అన్నారు. కావున అరెస్టు చేసిన రైతు నాయకులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది

# జిల్లా ప్రజలకు హోలీ శుభాకాంక్షలు నయీమ్ ఖురేషి



**కొత్తగూడెం మార్చి 13 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర మైనార్టీ నాయకులు ఉర్దూగర్ చైర్మన్ నయీమ్ ఖురేషి జిల్లా ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి విజయం సాధించిన సందర్భంగా జరుపుకునే పండుగ హోలీ అని సుఖం దుఃఖం అన్ని కలిసిన రంగులే ఈ హోలీ పండుగ అని కుల మతాలకతీతంగా అందరిని ఒకచోటకి హోలీ చేర్చుతుందన్నారు. నయీమ్ ఖురేషి జిల్లా ప్రజలందరికి హోలీ శుభాకాంక్షలు తెలిపారు

# ఏజెన్సీలో డాక్టర్ గీతా పావని వైద్య సేవలు అభినందనీయం

■ కిడ్నీ డే సందర్భంగా కిడ్నీ వైద్య నిపుణురాలిని అభినందించిన ఐద్వా



**భద్రాచలం మార్చి 13 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం వంటి ఏజెన్సీ ప్రాంతంలో మహిళ కిడ్నీ వైద్యురాలు ఉండటం ఎంతో అవసరం అని గుర్తించి ఇతర ప్రాంతాలలో మంచి అవకాశాలు ఉన్నప్పటికీ ఏజెన్సీ ప్రాంత ప్రజలకు సేవ చేయాలన్న లక్ష్యంతో భద్రాచలం పట్టణంలో సూర్య ఆసుపత్రిని నెలకొల్పి ఈ ప్రాంత ప్రజలకు కిడ్నీ వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ గీత పావని అభినందనీయురాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు డి సీతాలక్ష్మి, సీనియర్ నాయకురాలు నాదెండ్ల లీలావతి అన్నారు. గురువారం ప్రపంచ కిడ్నీ డే సందర్భంగా భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సూర్య హాస్పిటల్స్ కిడ్నీ వైద్య నిపుణురాలు డాక్టర్ గీత పావని శాలువా తో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా సీత లక్ష్మీ లీలావతి లు మాట్లాడుతూ ఏజెన్సీ కేంద్రమైన భద్రాచలం పట్టణంలో అత్యాధునిక సౌకర్యాలతో సూర్య ఆస్పత్రిని నెలకొల్పటమే కాక డయాలసిస్ సెంటర్ ను కూడా అందుబాటులో తీసుకురావడం అభినందనీయమని అన్నారు. చిన్న వయసులోనే వైద్య వృత్తిలో రాణిస్తున్న గీత పావని భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు. ఏజెన్సీలో అనునిత్యం కిడ్నీ సంబంధిత వ్యాధులు వ్యాధులతో బాధపడుతూ హైదరాబాద్ ఖమ్మం విజయవాడ వంటి సుదీర్ఘ ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి నుండి ఇక్కడే అన్ని రకాల కిడ్నీ వైద్య సేవలు అందడం ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరమని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు జి జీవనజ్యోతి, వై పూర్ణిమ, నాగలక్ష్మి, కనక శ్రీ పాల్గొన్నారు

# ట్రైబల్ మ్యూజియం పనులను పరిశీలించిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్



**భద్రాచలం మార్చి 13 నవభూమి ప్రతినిధి:** ఆదివాసి గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు కనుమరుగు కాకుండా అందరికీ గుర్తుండి పోయేలా మ్యూజియం ని చూడగానే కొత్త అనుభూతి వచ్చేలా సర్వ సుందరంగా ముస్తాబు చేస్తున్నామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం నాడు ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంలో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రైబల్ మ్యూజియం నాకు సంబంధించిన అన్ని పనులు చివరి దశకు వచ్చాయని ఈనెల 22 వరకు పూర్తిస్థాయిలో అన్ని పనులు పూర్తిచేసి శ్రీరామనవమి నాటికి ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం పాతకాలపు ఇల్లు నిర్మాణము పూర్తిస్థాయిలో చేపట్టడం జరిగిందని, కోయకల్చర్ కు సంబంధించిన పెయింటింగ్ చిత్రాలు చివరి దశకు వచ్చాయని, పండుగలకు సంబంధించిన పెయింటింగ్ చిత్రాలు చిత్రీకరణ జరుగుతుందని అన్నారు. బాక్స్ క్రికెట్ గ్రౌండ్, బోటింగ్ చెరువు మరియు ఆర్చరీ గ్రౌండ్ పనులు సోమవారం వరకు పూర్తి అవుతాయని, పిల్లల ఆట స్థలాలు పూర్తిస్థాయిలో నిర్మాణం జరిగిపోయిందని అన్నారు. సందర్శకులు మ్యూజియమును సందర్శించినప్పుడు వారికి గిరిజన వంటకాలకు సంబంధించిన అన్ని రకాల ఆహార పదార్థాలు అందుబాటులో ఉంచుతున్నామని వాటికి సంబంధించిన స్టాల్స్ కూడా సిద్ధం చేశామని అన్నారు. గిరిజన వంటకాలతో పాటు చైనీస్ ఫుడ్, కోయకల్చర్ కు సంబంధించిన బొమ్మలు కూడా సందర్శకులు కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టామని, పాత తరంకు సంబంధించిన అన్ని కళాఖండాలు మ్యూజియంలో పొందుపరచడం జరిగిందని అన్నారు. పర్యాటకులు మ్యూజియంను సందర్శించి పూర్తిస్థాయిలో గిరిజన కల్చర్ కు సంబంధించిన ప్రతి అంశం క్షుణ్ణంగా తెలుసుకునేలా వాటి యొక్క చరిత్ర ప్రదర్శించేలా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, డి ఈ హరీష్, స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు, ఏ ఎస్ ఓ నర్సింగరావు, ఏపీ ఓ పవర్ వేణు, డీఎస్ఓ ప్రభాకర్ రావు, ఈవో జిపి శ్రీనివాసరావు, హెచ్ ఓ చిట్టిబాబు, మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు

# జీఎం ఆఫీస్ ముందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా



**కొత్తగూడెం మార్చి 13 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు వీ కే ఓ సి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి జి ఎం శాలేం రాజు కు మెమోరాండం అందించారు. బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జునరావు అధ్యక్షతన సమావేశం జరుగగా ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ అధ్యక్షులు సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ లు పాల్గొన్నారు. వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ కొత్తగూడెం వీ కే ఓ సి లో బొగ్గు వెలికి తీసే పనిని ప్రైవేటువారికి అప్పగిస్తే కొత్తగూడెం ఏరియా పరిస్థితి ఏమైపోవాలని ఆందోళన వ్యక్తం చేశారు. వీ కే ఓ సి ప్రైవేటీకరణ ప్రయత్నాలను చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కు సింగరేణి మనుగడ కార్మికుల సంక్షేమం పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే ప్రైవేటీకరణ ను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే సంస్థకు రావాల్సిన 35వేల కోట్ల రూపాయల బకాయిలను చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి నీ నిర్వీర్యం చేస్తుందన్నారు. ప్రైవేటీకరణ విషయంలో ప్రభుత్వం పునరాలోచించుకోవాలని కోరారు. లేని పక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏటువంటి పోరాటాలకు అయిన సిద్ధమని తేల్చిచెప్పారు. అన్ని కార్మిక సంఘాలు తమతో కలిసి వచ్చి ప్రైవేటీకరణను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రైవేటీకరణ మీద అనేక ఉద్యమాలు చేస్తున్న సంఘం ఏఐటీయూసీ అని రాష్ట్ర ప్రభుత్వం మరియు యాజమాన్యం ప్రైవేటీకరణ కు ముందుకు పోతే సహించేది లేదని ప్రైవేటు వాళ్ళతో బొగ్గు తీస్తే ఇక్కడి కార్మికులు ఎమైపోవాలని ఇప్పటికే కొత్తగూడెం లో బొగ్గగనుల లేక వివిధ ఏరియా లకు డిపుటేషన్ ల మీద వెళ్లి పని చేస్తున్నారు అని వారి అందరి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ప్రైవేటీకరణ ను అడ్డుకోవడానికి తమ యూనియన్ సిద్ధంగా ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కార్యదర్శి వంగా వెంకట్, కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరాస్వామి, కార్పొరేట్ కార్యదర్శి రమణమూర్తి, ఆఫీస్ బేరర్ లు పిట్ సెక్రటరీ లు, కార్మికులు పాల్గొన్నారు.

# తండ్రి బాటలో తనయుడు

## వ్యవసాయంపై విదేశాల్లో అధ్యయనం..

## వ్యసాయంపై తుమ్మల యుగంధర్ మక్కువ



**కొత్తగూడెం మార్చి 13 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు,కాంగ్రెస్ యువ నేత డాక్టర్ తుమ్మల యుగంధర్ వ్యవసాయానికి టెక్నాలజీ జోడించే పనిలో ఉన్నారు. వ్యవసాయం అంటే ప్రాణ పదంగా భావించే మంత్రి తుమ్మల తనయుడిగా యుగంధర్ సైతం తండ్రి బాటలోనే వ్యవసాయం పై మక్కువ పెంచుకున్నారు. విదేశాలకు వెళ్లి ఆయిల్ పామ్ గురించి మరిన్ని మెళకువలు తెలుసుకున్నారు. ఖాళీ సమయాల్లో తను కూడా వ్యవసాయ క్షేత్రం లో గడుపుతున్నారు. గురువారం అశ్వారావుపేట లోని తమ వ్యవసాయ క్షేత్రంలో కోకో పంటను యుగేందర్ పరిశీలించారు. ఇటీవల విదేశాలకు వెళ్లి వ్యవసాయం పై మరింతగా విస్తృతంగా అధ్యయనం చేశారు. తక్కువ నీటితో ఎక్కువ పంటలు పండించేలా ప్రణాళిక రచిస్తున్నారు. వ్యవసాయాన్ని నూతన టెక్నాలజీని జోడించి అనేక అంతర్ పంటలు పండిస్తూ లాభాలు గడిస్తూ రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు యువరైతు డాక్టర్ తుమ్మల యుగంధర్.

# ఇంటింటికి కుంభమేళ త్రివేణి సంగమ జలం పంపిణీ



**ఖమ్మం, నవభూమి మార్చి 13:** భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి మార్తి వీరభద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో మహాకుంభమేళా సందర్భంగా సేకరించిన పవిత్ర జలాలను 37వ డివిజన్లో ఇంటింటికి గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి అధికార ప్రతినిధి మార్తి వీరభద్ర ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి భారతీయుడు నదులును మాతలగా భావిస్తూ పూజిస్తారని, అదేవిధంగా నదులను యమునా మాత సరస్వతి మాత గంగ మాత అని పిలుస్తారని, నదులను తల్లులుగా భావిస్తారని, 2025 సంవత్సరంలో త్రివేణి సంగమంలో జరిగిన మహాకుంభమేళా చాలా పవిత్రమైనదని దేశ విదేశాల నుంచి కూడా ఎందరో భారతీయులు సాంప్రదాయాన్ని అనుసరించేవారు ఈ మహా కుంభమేళా కోసం తరలి వచ్చి పవిత్ర స్నానాలు ఆచరించి, పునీతులైనరని, కొన్ని అనివార్య కారణాల వల్ల కుంభమేళాలో పాల్గొని భక్తుల కోసము ఈ త్రివేణి సంగమ జలాన్ని పంపిణీ చేయడం జరిగినది తెలియజేయడం జరిగిందన్నారు. ఈ త్రివేణి సంగమ జల పంపిణీ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు మందా సరస్వతి, ఉపాధ్యక్షులు బోయినపల్లి చంద్రశేఖర్, దళిత మోర్చా జిల్లా నాయకులు, చింతమల్ల వీరస్వామి, బిజెపి జిల్లా నాయకులు పిల్లల వెంకటనారాయణ, డీకొండ శ్యాంసుందర్, సూరి విష్ణు, దారా శ్యామ్, పసుమర్తి సంతోష్ సోడే ధర్మేందర్, నర్మదా పాల్గొన్నారు

# దహన సంస్కారాలకు రూ.20 వేల నుండి రూ.30 వేలకు పెంపు



**పాల్వంచ మార్చి 13 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ జెన్కోలో పనిచేస్తూ, మరణించిన వారి కుటుంబ సభ్యులకు దహన సంస్కారాల కింద రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వం ఇకపై ముప్పై వేల రూపాయిలు అందచేయనున్నట్లు టి ఆర్వి కె ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల రమేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో కేవలం రూ.20వేలు మాత్రమే ఇచ్చేవారని, ఇప్పుడు రూ.30 వేలు పెంచుతూ ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు.

# మోతాదుకు మించిన మందులు వాడితే కిడ్నీలకు ప్రమాదం

**సత్తుపల్లి, నవభూమి, మార్చి 13 :** మోతాదుకు మించిన మందులు వాడినా, ధూమపానం, మద్యపానం అలవాట్లు కిడ్నీల ఆరోగ్యాన్ని దెబ్బతిస్తాయని సత్తుపల్లి ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ వెంకటేశ్వర్లు, కిడ్నీ డయాలసిస్ డయాలసిస్ విభాగం అధిపతి డాక్టర్ సురేష్ లాల్ అన్నారు. గురువారం జలగం వెంగళరావు అటానమస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జంతు శాస్త్ర విభాగం, భాగ్య హెల్త్ విభాగం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. గోపి ఆధ్వర్యంలో ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని పురస్కరించుకొని గవర్నమెంట్ ఏరియా ఆసుపత్రి కిడ్నీ డయాలసిస్ యూనిట్ ని క్షేత్రస్థాయి అధ్యయనానికి బీఎస్సీ లైఫ్ సైన్స్ విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగ్గా డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ సురేష్ లాల్ మాట్లాడుతూ ఇష్టమొచ్చిన రీతిలో పెయిన్ కిల్లర్స్ వాడ రాదన్నారు. డాక్టర్ సలహా లేకుండా స్వయం నిర్ణయంతో మోతాదుకు మించి మందులను వాడడం కిడ్నీలకు నష్టం కలుగుతుందన్నారు. ధూమపానం, మద్యపానం అలవాట్లు ఉంటే మానుకోవాలన్నారు. శారీరక శ్రమ తప్పనిసరన్నారు. సక్రమమైన ఆహార నియమాలు పాటించకపోవడం వలన నష్టం కలుగుతుందన్నారు. మరి కొందరిలో వంశపారపర్యంగా కిడ్నీ సమస్యలు రావచ్చన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఈ మధ్యకాలంలో ఎక్కువ మంది కిడ్నీ సమస్యలతో బాధపడుతున్నారు దానికి గల కారణాలను విద్యార్థులకు వారు వివరించడం జరిగింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత




విద్యార్థులకు ఈ విషయాల మీద ఎక్కువగా అవగాహన ఉంటే వారి గ్రామాలలో ప్రజలకు అవగాహనను తీసుకొస్తారన్నారు. ఏ రకమైనటువంటి ఆహార నియమాలు తీసుకుంటే కిడ్నీ వ్యాధులు దరిచేవో విద్యార్థులకు సూచించారు. విద్యార్థిని, విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. అక్కడ ఉండే డయాలసిస్ పేషంట్ల స్థితిగతులను విద్యార్థులు పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డయాలసిస్ ఇంచార్జ్ వినోద్ , కళాశాల జంతు శాస్త్ర అధ్యాపకులు రవి కుమార్ , దండు వెంకటేశ్వర్లు , డయాలసిస్ సిబ్బంది విద్యార్థిని, విద్యార్థుల సందేహాలు తీర్చారు.

# కిష్టారం సైలో బంకర్ సమస్యకు త్వరలో పరిష్కార మార్గం

- బంకర్ తొలగింపా.. 2013 యాక్ట్ ప్రకారం పరిహారమా..
- తుది నిర్ణయం త్వరలో వెల్లడి
- రిలే నిరాహార దీక్షలు ఆందోళనలు ఆపండి
- కృష్టారం ప్రజలకు సింగరేణి డైరెక్టర్ పా హామీ








**సత్తుపల్లి, నవభూమి, మార్చి 13 :** మండల పరిధిలోని కిష్టారం గ్రామం దగ్గర సింగరేణి ఏర్పాటుచేసిన సైలో బంక్ ద్వారా వస్తున్న కాలుష్యం వల్ల ప్రజలు అనారోగ్యం పాలై పలువురు వరుసగా మరణించడంతో 32 రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్నారు. దీక్ష శిబిరం వద్ద కిష్టారం ప్రజలను సింగరేణి డైరెక్టర్ పా వెంకటేశ్వర్లు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ కలిసి మాట్లాడారు. కాలుష్యం వలన కిష్టారం ప్రజలు పడుతున్న ఇబ్బందులను స్వయంగా పరిశీలించారు. ప్రత్యామ్నాయ మార్గాల పై అన్వేషణ చేస్తామన్నారు. సైలో బంకర్ వద్ద వస్తున్న కాలుష్యన్ని నియంత్రించటం సాధ్యం కాకపోవచ్చన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేగా డాక్టర్ రాగమయి గెలిచిన నాటి నుండి ఈనాటి వరకు అవకాశం వచ్చినప్పుడల్లా అసెంబ్లీ సమావేశాల్లో కృష్టారం గ్రామ ప్రజల కాలుష్యం గురించి ప్రస్తావిస్తున్నారని కాంగ్రెస్ నేత డాక్టర్ దయానంద్ అన్నారు. రాష్ట్ర మంత్రులు బట్టి విక్రమార్క , తుమ్మల నాగేశ్వరరావు , పొంగులేటి శ్రీనివాసరెడ్డి లతో సమస్యల గురించి అను క్షణం మాట్లాడుతూనే వున్నారని దయానంద్ అన్నారు .సింగరేణి డైరెక్టర్ పా ద్వారా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి నివేదిక అందిస్తారన్నారు. త్వరలో నే కిష్టారం ప్రజల సైలో బంకర్ సమస్య పరిష్కారం అవుతుందన్నారు. కిష్టారం గ్రామం వద్ద వున్న సైలో బంక్ ను పూర్తి సింగరేణి తొలగించటం లేదా కిష్టారం అంబేద్కర్ నగర్ కాలనీ ప్రజలకు 2013 యాక్ట్ ప్రకారం ప్యాకేజి ఇవ్వటం గురించి ప్రభుత్వం తో మాట్లాడతాము అని హామీ ఇచ్చారు. తాత్కాలికంగా రిలే నిరాహార దీక్ష విరమించండి అని తెలియజేసారు. కిష్టారం గ్రామ ప్రజలకు న్యాయం జరగకపోతే మేమే ముందుండి పోరాటం చేస్తాము అని డాక్టర్ మట్టా దయానంద్ కాలుష్య బాధిత ప్రజలకు హామీ ఇచ్చారు. సైలో బంకర్ ఏర్పాటు చేసిన ఐదు సంవత్సరాల కాలంలో శ్వాస కోస వ్యాధులతో పాటు, గుండె సంబంధిత వ్యాధులతో 25 మంది మరణించినట్లు దీక్షా శిబిరంలో ఉన్న ప్రజలు సింగరేణి డైరెక్టర్ పా వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కొత్తగూడెం ఏరియా జిఎం శాలెం రాజు తో పాటు జెవిఆర్ఓసి కిష్టారం ఓసి సూర్యనారాయణ, ప్రహ్లాదులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉడతనేని అప్పారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ త్రివేణి పాఠశాలలో ఆనందోత్సహాలతో హెూలీ సంబరాలు

**పాల్వంచ మార్చి 13 నవభూమి ప్రతినిధి:** పట్టణ పరిధి లోని దమ్మపేట సెంటర్ లో గల త్రివేణి పాఠశాలలో ముందస్తు హెూలీ పర్వదినాన్ని గురువారం అత్యంత ఉత్సహంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రిన్సిపల్ జి నేతాజీ నేతృత్వంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి ఈ వేడుకలు కొనసాగించారు. వసంత ఋతువులో ప్రకృతి పులకరించే వర్ణ శోభిత పర్వదినమే ఈ హెూలీ పండుగని, ఈ పండుగ అందరి జీవితాలలో వసంత రంగులు పూయాలని, పిల్లలకు ప్రకృతి పట్ల అవగాహన కల్పించే విదంగా చక్కగా వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, సిఆర్ఓ కాట్రగడ్డ మురళి కృష్ణ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు, ఇతర సిబ్బందికి హెూలీ శుభాకాంక్షలు తెలియజేయగా ఈ కార్యక్రమంలో పాఠశాల కిడ్స్ ఇంచార్జ్ జి కవిత, క్యాంపస్



## త్రివేణిలో హెూలీ రంగేళి




**ఖమ్మం నవభూమి మార్చి 13:** ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో గురువారం ముందస్తుగానే హెూలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ హెూలీ పండుగ సందర్భంగా వాడే రంగులు రసాయన రహితంగా పర్యావరణహితంగా శరీరానికి హాని కలిగించనివిగా ఉండాలని అన్నారు రసాయనాలు కలిపిన రంగులు వాడడం వల్ల చర్మ సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని కాబట్టి తల్లిదండ్రులు పిల్లలు వాటిపై అప్రమత్తత కలిగి ఉండాలని ఆనందంగా పర్యావరణహితంగా హెూలీని జరుపుకోవాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ హెూలీ పండుగ వివిధ రంగుల మిశ్రమమని మనిషి జీవితంలో ఉండే అనేక రకాల అంశాలకు ఈ రంగులు ప్రత్యేకంగా నిలుస్తాయని అన్ని రంగులు కలిసిన ఇంద్రధనస్సు ఎంత అందంగా ఉంటుందో మానవ జీవితం కూడా అంత అందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## గ్రావిటీ పాఠశాలలో ముందస్తు హెూలీ వేడుకలు





**టేకులపల్లి మార్చి 13 నవభూమి ప్రతినిధి:** మండల కేంద్రంలోని గ్రావిటీ ప్రీమియర్ పాఠశాలలో ముందస్తుగా హెూలీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ హెూలీ వేడుకల్లో నర్సరీ నుండి ఏడవ తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులు హెూలీ రంగులు పూసుకుని ఎంతో ఉత్సాహంగా హెూలీ పండుగను జరుపుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ బోడ పూన్య నాయక్ మాట్లాడుతూ చదువుతోపాటు మన పండుగల సంస్కృతి సాంప్రదాయాలను మరిచిపోకుండా పండగ ఆవశ్యకతను తెలియజేశారు. ఈ వేడుకల్లో పాఠశాల ప్రిన్సిపాల్ బొడ్డుపల్లి బ్రహ్మాచారి, ఉపాధ్యాయులు గంగా, స్వాతి, భవాని, సంజు, లలిత, ఆదిత్య, సరస్వతి, డాన్స్ మాస్టర్స్ రాజు, పండు, పవన్, సుశీల, మంగమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయించాలి

**జన్నారం, నవభూమి:-** రాష్ట్ర బడ్జెట్లో విద్యా రంగానికి 15% నిధులు కేటాయించాలని బీజేవైఎం మండల అధ్యక్షులు ముడుగు ప్రవీణ్ డిమాండ్ చేశారు. గురువారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ మేనిఫెస్టోలో విద్యా రంగానికి 15 నిధులు కేటాయిస్తామని ఇచ్చిన హామీకి కట్టుబడి ఉండాలన్నారు. అలాగే సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని పేర్కొన్నారు.

## వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజెఐ)

# జిల్లా కన్వీనర్‌గా బచిమంచి రమేష్ (జెమిని రమేష్)

**ఖమ్మం మార్చి 13 నవభూమి ప్రతినిధి:** జర్నలిస్టుల సంక్షేమే లక్ష్యంగా పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాణా ప్రతాప్, ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీనివాస్ ల సూచన మేరకు రాష్ట్ర ఉపాధ్యక్షుడు అనిల్ దేశాయ్, సంఘం నాయకులు నారా సుబ్రహ్మన్యేశ్వర్ రావు (ఎన్.ఎస్.రావు) ఖమ్మం జిల్లా అడహక్ కమిటీని ప్రకటించారు. బుధవారం సాయంత్రం ఖమ్మం పట్టణంలోని కృష్ణా ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సంఘ సమావేశంలో వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా ఖమ్మం అడహక్ కమిటీ కన్వీనర్ గా బాచిమంచి రమేష్ (జెమిని రమేష్), కో కన్వీనర్ లుగా గడల నరసింహారావు, దొబ్బల శ్రీధర్, కుమార్, అప్పా వంశీకృష్ణ లను ప్రకటించారు. ఈ సమావేశంలో అనీల్ దేశాయ్, ఎన్.ఎస్.రావు లు మాట్లాడుతూ సంఘం నిర్మాణం, జర్నలిస్టుల సమస్యలు, ఇళ్ళ స్థలాలు, ఆరోగ్య భద్రత, సంఘ సభ్యత్వాల నమోదు అంశాలు వివరించారు. ప్రతిభావంతులైన జర్నలిస్తులను ప్రోత్స హి%శీ%చేందుకు జాతీయ స్థాయిలో ఉత్తమ జర్నలిస్ట్ ల అవార్డు లను ఎంపికచేసి జర్నలిజం విలువలను పెంచే యోచనలో సంఘం ఉందన్నారు. జర్నలిస్టుల సంక్షేమ%శీ% కోసం కృషి చేస్తుందన్నారు. జర్నలిస్టుల హక్కులు పరిరక్షించేందుకు జాతీయ స్థాయిలో సంఘం పనిచేస్తుందని, పోరాట పటిమ కలిగిన ఖమ్మం జిల్లాలో సంఘం ను బలోపేతం చేసే ప్రక్రియలో భాగంగా



జిల్లా అడహక్ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ రమేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు భాద్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు రాణాజీ, రాష్ట్ర నాయకులు అనీల్, ఎన్.ఎస్.రావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. క్షేత్ర స్థాయిలో జర్నలిస్టులను భాగస్వామ్యం చేస్తూ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా యూనియన్ ను బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఖమ్మం జిల్లాలో జర్నలిస్టు సంఘాలు ఆధిపత్య పోరుతో జర్నలిస్టుల సంక్షేమం మరిచాయని అన్నారు. ఈ సమావేశంలో జర్నలిస్టులు సంతోష్, శ్రీనివాస చారి, సుదర్శన్,కుమార్,కిరణ్ కుమార్, జగన్ మోహన్, రామకృష్ణ పాల్గొన్నారు

# రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో ఘనంగా 'హెూలీ' వేడుకలు

**ఖమ్మం మార్చి 13 నవభూమి ప్రతినిధి:** రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో చిన్నారులు హెూలీ వేడుకలలో పాల్గొని తమ స్నేహితులు, ఉపాధ్యాయులకు రంగులను చల్లుతూ ఒకరికి ఒకరు హెూలి శుభాకాంక్షలు తెలుపుకుంటూ తమ స్వచ్ఛమైన మనస్సుతో ఆనందతన్మయత్వం చెందుతూ చిన్నారులు చిరునవ్వులను చిందిస్తూ రంగేళిని ఎంతో ఉత్సాహంగా కేరింతలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమములో స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు పాల్గొని మాట్లాడుతూ హెూలీ పండుగను కాముని దహనం అని కూడా అంటారని హెూలి పండుగ దేశంలో అత్యంత వేడుకగా జరుపుకునే పండుగలలో ఇది ఒకటి అంటూ ఈ పండుగ సత్యయుగం నాటి నుంచి జరుపుకుంటున్నారంటూ హిందు పురాణాల ప్రకారం హెూలీ అనగా అగ్నితో పునీతమైనదంటూ మనలోని చెడుకోరికలను ధహింపచేసుకొని సమాజహితాన్ని కోరుతూ మతసామరస్యాన్ని పెంపొందింపజేసుకోవాలంటూ దేశాభివృద్ధిలో విద్యార్థులు కీలకమంటూ విలువలు, ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ పనిచేస్తుందంటూ అందరికి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కొండా కృష్ణవేణి పాల్గొని, హెూలీ పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేస్తూ విద్యార్థులకు పండుగల యొక్క ప్రాముఖ్యతలను, మన సంస్కృతి




సాంప్రదాయాలను తెలియజేస్తూ విద్యార్థులందరూ ప్రకృతి హితమైన రంగులను మాత్రమే ఉపయోగించాలంటూ రసాయనికి రంగులను వాడి కాలుష్యాన్ని కలుగజేస్తూ ప్రమాదాలకు గురికావొద్దంటూ జాగ్రత్తలను తెలియజేస్తూ అందరికి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యేయేతర సిబ్బంది, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విధుల్లో చేరుతున్న నూతన అధ్యాపకులు

- ఖమ్మం బాలికల కళాశాలలో ఘన స్వాగతం
- అభినందించిన ప్రిన్సిపాల్స్ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కెఎస్ రామారావు



**ఖమ్మం మార్చి 13 నవభూమి ప్రతినిధి:** ఇంటర్మీడియట్ విద్య ఇక బలోపేతం కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ కొలువుల జాతరలో 12 వందలకు పైగా నూతన అధ్యాపకులకు బుధవారం హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అపాయింట్మెంట్ లేఖలు ఇచ్చారు. సంతోషంతో వాటిని అందుకున్న నూతన అధ్యాపకులు గురువారం వారికి ఎలాట్ అయిన కళాశాలల్లో జాయినింగ్ రిపోర్ట్ చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎంతో మంచి పేరున్న ఖమ్మం బాలికల జూనియర్ కళాశాలకు తొమ్మిది మంది నూతన అధ్యాపకులు రానున్నారు. వారిలో గురువారం 8 మంది రిపోర్ట్ కూడా చేశారు. నూతన అధ్యాపకులను ప్రిన్సిపాల్ బి.అరుణ్ కుమార్, కళాశాల సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. వారందరినీ ప్రిన్సిపాల్ అరుణ్ కుమార్ జాయిన్ చేసుకున్నారు. మంచి సలహా సూచనలు ఇచ్చారు. ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన ప్రిన్సిపాల్స్ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కెఎస్ రామారావు ఖమ్మం బాలికల జూనియర్






కళాశాలకు వచ్చారు. నూతన అధ్యాపకులకు అభినందనలు తెలియజేశారు. నూతన అధ్యాపకులకు ఏ చిన్న అవసరం వచ్చినా జిజెఎల్ఏ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిజెఎల్ఏ సెక్రటరీ నాగేశ్వరరావు, ట్రెజరర్ లలిత, లేడీస్ సెక్రటరీ చంద్రకళ పాల్గొన్నారు

# శ్రీ చైతన్యల కుటుంబ సాంప్రదాయల ప్యామిలీ ఫెస్ట్



**ఖమ్మం నవభూమి మార్చి 13:** స్థానిక మమత రోడ్ నందుగల శ్రీచైతన్య ఒలంపియాడ్ పాఠశాలలో ప్యామిలీ ఫెస్ట్ సంస్కృతి, సాంప్రదాయాల వేడుక ఈ వేడుకను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకను ఉద్దేశించి శ్రీచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య మాట్లాడుతూ అంతరించి పోతున్న కుటుంబ వ్యవస్థ, మానవ విలువలు కాపాడలని అన్నారు. పిల్లలు చిన్నతనం నుంచే వినయం, విధేయత అలవర్చుకోవాలని చెప్పారు. ఈ వేడుకకు తల్లిదండ్రులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాద్యాయులు టిఎల్ఎన్. శర్మ మాట్లాడుతూ తల్లిదండ్రుల పట్ల పిల్లలకు గౌరవం, భక్తి భావంతో పాటు కుటుంబ సంస్కృతి సాంప్రదాయాలను అలవర్చుకోవాలని తెలిపారు, మరియు పిల్లలు వారి వారి తల్లిదండ్రులకు పాదపూజ చేసి గౌరవించుకొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఎ.జి.యం. చేతన్ మాధుర్, కోఆర్డినేటర్ కృష్ణారావు, ప్రిన్సిపాల్స్ టిఎల్ఎన్. శర్మ, ఏడుకోండలు, వైస్ ప్రిన్సిపాల్స్ రామకృష్ణారెడ్డి, ఐ.పి.ఎల్ ఇన్చార్జ్ రాజశేఖరరెడ్డి, డీన్స్ కె.వి.ఆర్, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అద్దంకి దయాకర్ ఎమ్మెల్సీగా ఏకగ్రీవం పట్ల బుడగం శ్రీనివాస్ హర్షం



**భద్రాచలం మార్చి 13 నవభూమి ప్రతినిధి:** ఉద్యమకారుడు, కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ కి ఎం.ఎల్.సి గా ఈరోజు ఏకగ్రీవం కావడం పట్ల హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు టి పి సి సి సభ్యుడు బుడగం శ్రీనివాస్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాలు గా పార్టీ కోసం కష్టపడుతు, అధికార ప్రతినిధి హోదాలో పార్టీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు గాను వివిధ మాధ్యమాల ధ్వారా తన గళాన్ని విప్పిన అద్దంకి దయాకర్ కి ఎం ఎల్ సి ఇవ్వడం హర్షించదగ్గ విషయం అని,పార్టీ సిద్ధాంతాలను నమ్ముకుని, పార్టీ కి విధేయుడిగా ఉంటు ఇటు ప్రజల్లో అటూ పార్టీ లో మంచి గుర్తింపు తెచ్చుకున్న నాయకుడుగా అద్దంకి దయాకర్ అనతి కాలంలోనే ప్రజల మన్ననలు పొందడం విశేషమ్ అని అన్నారు. అదే విధంగ అనేక సార్లు అధిష్టానం అధేశాల మేరకు వేరే అభ్యర్ధికి సీట్ల సార్ధుబాటూ కోసం తన టికెట్ ని కూడా త్యాగం చేసిన అద్దంకి దయాకర్ కు ఈరోజు పార్టీ గుర్తించి గౌరవించడం పట్ల, పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు యెప్పటికైనా సముచిత స్థానం దక్కతుంధనే ఆశాభావాన్ని పెంపొందించిన సిఎం రేవంత్ రెడ్డి గారికి మరియు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బోగల శ్రీనివాసరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సరెల్ల నరేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బలుసు సతీష్, కోటేష్, కృష్ణా రెడ్డి, సరెళ్ళ వెంకటేష్, రాగం సుధాకర్, ప్రసన్న తదితరులు ఉన్నారు

# ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతుల వరదాయిని సీతారామ ప్రాజెక్ట్

- సీతారామ టన్నెల్ పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల
- సీతారామ పూర్తయితే ఎనిమిది లక్షల ఎకరాలకు సాగునీరు








**సత్తుపల్లి, నవభూమి, మార్చి 13 :** సీతారామ ప్రాజెక్టు ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతుల వరదాయని గా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభివర్ణించారు. గోదావరి జలాలను సాగునీరుగా అందించడమే చిరకాల స్వప్నం అన్నారు. వారం మండల పరిధిలోని యాతాలకంట టన్నల్ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. సీతారామ ప్రాజెక్టు కాలువలు, టన్నెల్స్ పూర్తయితే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎనిమిది లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందన్నారు. స్వయంగా తుమ్మల ట్రాక్టర్ నడుపుతూ టన్నెల్ లోపలకి అధికారులతో కలిసి వెళ్లారు. జరుగుతున్న పనులను స్వయంగా పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రూ.21 వేల కోట్లతో 25 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల మేర రుణమాఫీ చేశామని అన్నారు. 10 వేల కోట్లతో రైతు బంధు కు నిధులు కేటాయించామన్నారు . రైతులకు దాన్యంపై సన్న వడ్ల బోనస్ రూ.11 వందల కోట్ల కు రూ.900 కోట్లు ఇచ్చామన్నారు. మిగతా రూ.200 కోట్లు తొందరలోనే అందజేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోనే సత్తుపల్లి నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నార్ను. అన్ని రంగాల్లోనూ ఇంత అభివృద్ధి చెందిన ప్రాంతం రాష్ట్రంలోనే ఎక్కడా లేదన్నారు. అంతటి అభివృద్ధిలో తాను పాలు పంచుకున్నందుకు గర్వంగా ఉందన్నారు. ఈ ప్రాంత రైతాంగానికి శాశ్వత సాగునీటి పరిష్కారం గోదావరి మాత్రమేనని భావించి, సీతారామ ప్రాజెక్టును రూపకల్పన చేశామన్నారు. ఉమ్మడి జిల్లా ప్రజలకు ఈ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందేలా ప్రణాళిక రూపొందించినట్లు తుమ్మల చెప్పారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా సర్వతో ముఖాభివృద్ధి కోసం దివంగత ముఖ్యమంత్రి వెంగళరావు నుంచి తన వరకు అహర్నిశలు శ్రమిస్తున్నామన్నారు. జిల్లాకు గురుకులాలు, ఏకలవ్య పాఠశాలలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జాతీయ రహదారులు కూడా అన్ని మార్గాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. జగ్గయ్యపేట నుంచి కొత్తగూడెం వరకు మరో రహదారికి ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయన్నారు . వ్యవసాయ రంగానికి ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు. రైతులంతా హార్టికల్చర్ సాగుపై దృష్టి సారిస్తే ఆర్థిక సుస్థిరత సాధ్యమన్నారు. జిల్లా రైతాంగానికి వెన్నుదన్నుగా నిలిచే ఈ ప్రాజెక్ట్ కోసం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వంపై ఉన్న నమ్మకంతోనే సీతారామ ప్రాజెక్ట్ భూసేకరణ కు సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. సీతారామ ప్రాజెక్టు సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆగస్టు 15 నాటికి ప్రాజెక్టు పనులు పూర్తిచేసి గోదావరి జలాలు రైతుల పంట పొలాల్లో పారుతాయన్నారు. లంక సాగర్ ప్రాజెక్టు నుంచి చెరువులకు గోదావరి జలాలు అందుతాయన్నారు. భూసేకరణ పరిహారం అందజేయడంలో కుటుంబ కలహాలు ఉన్న రైతు ఖాతాలో పరిహారం జమ చేసి పనులు చేయాలన్నారు. ప్రాజెక్ట్ పనులు ఎక్కడ ఆగడానికి వీలులేదన్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను తుమ్మల ఆదేశించారు. కలెక్టర్ స్థాయి అధికారులు వచ్చినప్పటికీ కొందరు తహసీల్దారులు హాజరు కాకపోవడం విచారకరమన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు. రెండు జిల్లాలకు చురుకైన కలెక్టర్లు ఉండడం జిల్లా ప్రజల అదృష్టమన్నారు. వారి సహకారంతో అన్ని రకాల సమస్యలను పరిష్కరించుకోవాలని నాయకులకు కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బాలసానిలక్ష్మీనారాయణ, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్లు ముజామిల్ ఖాన్, జితేష్ వి పాటిల్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి, ఆర్ డి ఓ రాజేందర్ గౌడ్ ,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ దయానంద్ విజయకుమార్ సహా పలువురు నాయకులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

- నేతాజీనగర్‌లో సీసీ రోడ్డు పనుల పరిశీలన
- గచ్చిబౌలి కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి





**శేరిలింగంపల్లి- నవభూమి ప్రతినిధి, మార్చి 13:** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల నేతాజీ నగర్ లో రూ.20 లక్షలతో సీసీ రోడ్డు పనులను గురువారం జిహెచ్ఎంసి అధికారులు, కాలనీ వాసులతో కలిసి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో ఎక్కడా రాజీ పడకుండా నాణ్యత ప్రమాణాలను పాటించే విధంగా ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని సూచించారు. కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ వీలైనంత త్వరగా సీసీ రోడ్డు పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గచ్చిబౌలి డివిజన్ లో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా గచ్చిబౌలి డివిజన్ లో మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు గత నాలుగేళ్లలో కోట్లాది రూపాయల నిధులు ఖర్చు చేసి అభివృద్ధి పనులు చేపట్టామని, మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

# కాకర్ల కృష్ణుని దేవస్థానం కమిటీ చైర్మన్‌గా ఢిల్లీ వెంకటేశ్వర్లు

## ఘనంగా సన్మానంచిన గ్రామ పెద్దలు,భక్తులు





**జూలూరుపాడు, మార్చి 13 (నవభూమి ప్రతినిధి)–** మండల పరిధిలోని కాకర్ల గ్రామంలోని పాలగుట్ట పై స్వయంభూ గా కొలువు దీరిన రుక్మిణీ సమేత సంతాన వేణుగోపాల స్వామి దేవస్థానం జిల్లాలో ఎంతో ప్రసిద్ధి గాంచినది.పురాతన కాలం నుంచి కాకర్ల గ్రామ కొంగు బంగారమై భక్తుల కోరికలు నెరవేర్చుతుందని ప్రతీత.జీర్ణావస్థకు చేరుకున్న పాత దేవాలయం స్థానంలో గత మూడేండ్ల క్రితం ప్రభుత్వ,ప్రజల సహకారం కోటి రూపాయలు వెచ్చించి నూతన దేవాలయాన్ని నిర్మించుట లో మాజీ,తాజా చైర్మన్ ల ఆర్థిక సహకారం తో పాటు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు లో కీలక భూమిక పోషించారు. ప్రజా సహకారంతో అద్భుతమైన కోవెల నిర్మించారు. ఆనాటి నుంచి దేవస్థాన పాలక మండలి ఏర్పాటు చేసుకొని ఆధ్యాత్మిక కార్య క్రమాలు నిర్వహిస్తున్నారు. ఆ క్రమంలో దేవస్థానం పాలక మండలి నూతన చైర్మన్ గా ఢిల్లీ వెంకటేశ్వర్లు ను గురువారం గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దేవాలయంలో జరిగిన ఒక కార్య క్రమంలో బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా దేవస్థానం మాజీ చైర్మన్ గా సేవలందించిన చెరుకుమల్లి కృష్ణయ్య ను పాలక మండలి సభ్యులు, గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించారు. మాజీ చైర్మన్ కృష్ణయ్య పదవి కాలంలో దేవస్థానం అభివృద్ధి తోపాటు దైవ కార్యక్రమాల నిర్వహణలో చేసిన కృషిని పలువురు ప్రశంసించి అభినందించారు.నూతన చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన ఢిల్లీ వెంకటేశ్వర్లు కు స్వాగత ఆహ్వానం పలికారు.ఇరువురిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డిల్లి మాట్లాడుతూ ప్రశస్తి గాంచిన దేవాలయ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికున్నందుకు గ్రామ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.భక్తులకు దైవ కార్యక్రమాలతోపాటు దేవాలయ అభివృద్ధికి అందరి సహకారంతో శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు అల్లాడి నరసింహారావు, కాకర్ల మాజీ ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్ కుమార్, జూలూరుపాడు సొసైటీ చైర్మన్ చీమలపాటి బిక్షం,బిఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు చావా వెంకట రామారావు,యువజన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు జిడుగు రాఘవ, పదిమల రాంబాబు,కళ్యాణపు వెంకటప్పయ్య, చెరుకుపల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పొనకల్ విద్యార్థుల ముందస్తు హోలీ సంబురాలు

**జన్నారం, నవభూమి :–** పొనకల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయుల సమక్షంలో గురువారం ఘనంగా హోలీ వేడుకలు జరుపుకున్నారు. పాఠశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉట్టికొట్టే కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పండగల విశిష్టతను విద్యార్థులకు ఉపాధ్యాయులు తెలియజేశారు. ఇకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే.రాజేశం, ఉపాధ్యాయులు కే శ్రీకాంత్, బివనిత, కే. సుజాత, అజాద్ తదితరులు పాల్గొన్నారు



# క్రమశిక్షణ సహనం దాతృత్వాల కలయికే రంజాన్ నెల ఉపవాస లక్ష్యం

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా
- ముస్లిం తమ సంపాదనల నుండి జకాత్ చెల్లించటం అవశ్యకం
- ఉర్దూ ఘర్ ప్రెసిడెంట్ నయీమ్ ఖురేషి




**కొత్తగూడెం మార్చి 13 నవభూమి ప్రతినిధి:** ఇస్లాం మూలస్తంభాల్లో జకాత్ ముఖ్యమైందని ఉర్దూ ఘర్ చైర్మన్ నయీమ్ ఖురేషి, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా అన్నారు. రామ టాకీస్ ఏరియా ఇబాదుర్ రహమాన్ మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని, మాట్లాడుతూ క్రమశిక్షణ, సహనం, దాతృత్వాల కలయికే రంజాన్ నెల ఉపవాస లక్ష్యమని ఇస్లాంలో నమాజ్ ఉపవాసం హజ్ ఎంత ముఖ్యమైనవో అలాగే జకాత్ కూడా ఒకటని సంపన్న వర్గాలకు చెందిన ముస్లింలు తమ సంపాదనలో నుండి రెండున్నర శాతం జకాత్ చెల్లించటం అవశ్యకమని, దీని ద్వారా నిరుపేదలకు ఇది చేయూత అన్నారు. ఎవరైతే కడుపునిండా తిని తన పొరుగువాడు ఆకలితో అలమటించిన పట్టించుకోకుండా ఉంటాడో అతను ముస్లిం కాడని మహమ్మద్ ప్రవక్త (స. అ. సం ) బోధనలు మనకు ఆదర్శమన్నారు. రంజాన్ కు ఇంకో ప్రాముఖ్యత ఉందని రంజాన్ నెలలోనే పవిత్ర ఖురాన్ అవతరించిందని రంజాన్ కు దివ్య ఖురాన్ అవతరించిన నెల అన్నారు. మసీదు నిర్వాహకులు తో పాటు ఎండీ జమాల్, ఫరీద్, ఎండీ హమీద్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా అశ్వారావుపేట పాఠశాల సముదాయ వార్షికోత్సవం

**అశ్వారావుపేట మార్చి 13 నవభూమి ప్రతినిధి:** అశ్వారావుపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల సముదాయ వార్షికోత్సవం ఘనంగా జరగింది. గురువారం స్థానిక ప్రాథమిక పాఠశాల వేదికగా కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి పి హరిత అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి పి ప్రసాదరావు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఎదగడానికి చదువుతో పాటు ఇతర అంశాలు కూడా ఉండాలని అన్ని రకాలుగా విద్యార్థులను ప్రోత్సహిస్తూ తర్ఫీదునిస్తున్న ఉపాధ్యాయులు నిరంతరం కష్టపడుతూ, సమయపాలన పాటిస్తూ అశ్వారావుపేట కాంప్లెక్సుకు మంచి పేరు తెస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కాంప్లెక్సుడే ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయురాలు హరిత మాట్లాడుతూ అశ్వారావుపేట కాంప్లెక్సులో ఉపాధ్యాయులంతా ఏకతాటిపై ఉంటూ అందరూ సమన్వయంతో పని చేస్తారని, ఆరోగ్యకరమైన పోటీ తత్వంతో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. నారాయణపురం కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, అచ్యుతాపురం కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయురాలు షాహినా బేగం, కొండలరావు, వీరేశ్వరరావులు మాట్లాడుతూ అశ్వారావుపేట కాంప్లెక్సుకు అన్ని విషయాల్లో తన ప్రత్యేకతను చాటుతున్నారని సృజనకిరణం ను ప్రచురించడమే గాకుండా కాంప్లెక్సు నిర్వహణ ఎంతో ఆదర్శంగా ఉందని అన్నారు. అనంతరం మండలస్థాయిలో ఉత్తమ పాఠశాలగా ఎంపికైన నందమూరినగర్ పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సి.ఆర్.పి సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు సంపాదకత్వంలో విద్యార్థుల రచనలతో వెలువడిన సృజనకిరణం 4వ సంచికను ఆవిష్కరించారు. విద్యార్థుల చే నిర్వహించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో కాంప్లెక్సు కార్యదర్శి సత్యనారాయణ, సి.ఆర్.పి ప్రభాకరాచార్యులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు






# శాసన మండలి సభ్యునిగా ఎన్నికైన డాక్టర్ అద్దంకి దయాకర్

**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి , మార్చ్ 14 :** శాసన మండలి సభ్యునిగా డాక్టర్ అద్దంకి దయాకర్ నియమితులయ్యారు . గురువారం ఈ మేరకు తన తల్లి, భార్య మరియు మంత్రులు నాయకులతో కలిసి ఎన్నికైన పత్రం అందుకున్నారు. ఎట్టకేలకు పెద్దల సభలోకి యువ నాయకుని ప్రవేశం జరుగుతోంది . విద్యార్థి నాయకుడిగా రంగ ప్రవేశం చేసిన అద్దంకి దయాకర్ ఎస్సీల్లో ఏబిసిడి వర్గీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో స్వర్గీయ పివి రావు వెంట పనిచేశారు . పివి రావు ఆకస్మికంగా మృతి చెందడంతో మాల మహానాడు విడిపోయింది జాతీయ మాల మహానాడు కమిటీ ఏర్పాటు చేసుకొని పనిచేశారు . మరోవైపు తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషిస్తూ జేఏసీ వైస్ చైర్మన్ గా పని చేశారు. 2014లో కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు పార్టీలో చేరారు . నల్గొండ జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం నుండి 2014, 2018 లో రెండు పర్యాయాలు పోటీ చేసి స్వల్ప మెజార్టీతో ఓడిపోయారు. కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా కొనసాగుతూ నేటి ముఖ్యమంత్రి నాటి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అధ్యక్షులు రేవంత్ రెడ్డికి సన్నిహితంగా మెదిలారు. మునుగోడు శాసనసభ్యులుగా ఉన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేయడంతో ఏర్పడ్డ ఉప ఎన్నికల సందర్భంగా జరిగిన ఒక సమావేశంలో కార్యకర్తలనుంచి వచ్చిన ఒత్తిడితో కోమటిరెడ్డి బ్రదర్స్ పై మాట జారారు .

# 19 లోపు ఓటర్ జాబితా సవరణ పూర్తి చేయాలి

### రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి




కొత్తగూడెం మార్చి 13 నవభూమి ప్రతినిధి: గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాల నిర్వహణపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వార సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ జిల్లాలో ప్రతి 3 నెలలకు ఒకసారి పకడ్బందీగా అప్ డేట్ కావాలని, నూతనంగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి ఒక పౌరుడికి ఓటు హక్కు కల్పించాలని అన్నారు. ఓటర్ జాబితా సవరణ, బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం తదితర అంశాల పై జిల్లా ఎన్నికల అధికారులు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మార్చి 19 లోపు సమావేశాల నిర్వహణ పూర్తి చేయాలని ఆదేశించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం మినిట్స్ ఇతర వివరాలను మార్చి 27 లోపు ఎన్నికల కమిషన్ కు సమర్పించాలని ఆయన ఆదేశించారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ ఆధ్వర్యంలో అదే విధంగా అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా రెవెన్యూ డివిజన్ అధికారులు, ఏం.ఆర్.ఓ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశాలు నిర్వహించాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో నూతన ఓటర్ నమోదు, ఓటు బదిలీ, మరణించిన వారి ఓటర్ వివరాల తొలగింపు వివిధ అంశాలకు వాడే ఫారం 6,7,8 వివరాలను పూర్తి స్థాయిలో వివరించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, ఎలక్షన్ సూపరిటెండ్ రంగ ప్రసాద్, ఎన్నికల సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవితకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అల్వాల్ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి



అల్వాల్, నవభూమి ప్రతినిధి, మార్చ్ 14 : శాసనమండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత కు అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెను కలిసి పుష్పగుచ్చని అందజేశారు . చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి తో పాటు టిఆర్ఎస్ నాయకురాలు తులా ఉమా , నిర్మల రెడ్డిలు పాల్గొన్నారు

# మల్కాజిగిరి డివిజన్ ఆనంద్ బాగ్‌లో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ పాదయాత్ర, రూ.20 లక్షలతో సి సి రోడ్డు పనులు

మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి : ఆనంద్ బాగ్ లోని శ్రీధర్ ఎన్ క్లేవ్, మంజు రంగా అపార్ట్మెంట్ ప్రాంతాల్లో మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎన్ జగదీష్ గౌడ్ గురువారం పాదయాత్ర నిర్వహించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత నెలలో ఇక్కడి కాలనీవాసులు సిసి రోడ్డు నిర్మించాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి కి వినతి పత్రం ఇచ్చారు. ఈ క్రమంలోనే సిసి రోడ్డు నిర్మాణం కోసం 20 లక్షల రూపాయలను ఎమ్మెల్యే మంజూరు చేయించిన విషయాన్ని కాలనీ వాసులకు జగదీష్ గౌడ్ తెలిపారు. త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని ఆయన హామీ ఇచ్చారు. బ్రహ్మారాంబిక కాలనీ వాసుల డ్రైనేజీ సమస్యను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షులు సుధాకర్ శర్మ , సుమలత శర్మ , బి వి ఎస్ శాస్త్రి శ్రీధర ఎన్ క్లేవ్ అధ్యక్షులు శ్రీనివాస్ , కార్యదర్శి సూర్యకుమారి, కె వీ ఎస్ సుబ్రహ్మణ్యం,మురళి కృష్ణ ఆనంద్ బాగ్ అధ్యక్షులు, రుక్మిణి, బలరామ్, రేనా, రాజు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి

- పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మంద నాగకృష్ణ, బయ్యు అభిమన్యు




పాల్వంచ మార్చి 13 నవభూమి ప్రతినిధి: భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ రాష్ట్ర విద్యారంగ సమస్యలు పరిష్కరించాలనికోరుతూ స్థానిక జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మంద నాగకృష్ణ, బయ్యు అభిమన్యు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 6,500 కోట్ల రూపాయల స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని, రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదే విధంగా జిల్లా పరిధిలో ప్రభుత్వ పాఠశాలలో గురుకులాలలో ఆశ్రమ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, జిల్లాలో అద్దె భవనాలలో నిర్వహిస్తున్న వసతి గృహాలకు సొంత భవనాలను నిర్మించాలని, ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పథకం సక్రమంగా అమలు అయ్యేలా చూడాలని డైట్ చార్జీలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ఉన్నటువంటి ఆశ్రమ పాఠశాలలో ఇతర వసతి గృహాలలో సక్రమంగా మెనూ అమలు అయ్యేలా అధికారులు పర్యవేక్షణ పెరిగేలా చర్యలు తీసుకోవాలని. పరీక్షలకు సన్నద్ధం అవుతున్న పదవ తరగతి విద్యార్థులకు నాణ్యమైన అల్ప ఆహారం అందించాలని, ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలు కళాశాలలో ముందస్తు అడ్మిషన్ల ప్రక్రియ నియంత్రించాలని, ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజులు నియంత్రించాలని, అలాగే జిల్లా కేంద్రంలో న్యాయ విద్య కళాశాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు భవ్యశ్రీ , జిల్లా ఉపాధ్యక్షులు రాంచరణ్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు

- పాల్గొన్న మాజీ మంత్రి వనమా, రాఘవేంద్ర రావు




కొత్తగూడెం మార్చి 13 నవభూమి ప్రతినిధి: ఎమ్మెల్సీ కవిత జన్మదినం సందర్భంగా కొత్తగూడెం పట్టణంలో వేడుకలను ఘనంగా నిర్వహించి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వనమా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర వహించి, బతుకమ్మ పండుగను రాష్ట్రం నలుమూలల వ్యాప్తింపచేసిన ఉక్కు మహిళ ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టిన వాటిని ఎదుర్కొంటూ ప్రజా సేవ చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ ఎంపీపీ బభుక్యా సోనా, మాజీ కౌన్సిలర్ రుక్మేందర్ బండారి, అంబుల వేణు, వేముల



ప్రసాద్, మాజీ ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, టీబీజీకే నాయకులు కాపు కృష్ణ, కూసాని వీరభద్రం, మాజీ కోఆప్షన్ సభ్యులు దుడల బుచ్చయ్య, ఆరిఫ్ ఖాన్, మాజీ సర్పంచ్ మోతి, మాజీ ఉపసర్పంచ్ దుర్గేష్, మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, సత్యానారాయణ (సంపు ), పాల్వంచ పట్టణ అధ్యక్షులు రాజు గౌడ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు హుస్సేన్, నవతన్, పూల రవీందర్, బాచి, నిజాం, వినోద్, కరాటే శ్రీనివాస్, అచ్చు నరేందర్, నరకట్ల శేఖర్, పెయింటర్ రాజేష్, సురేందర్, అవునూరు చంద్రయ్య, నాగమణి, మునిలా, శివ, జయరాం, పెల్లి కుమార్, జానీ, శ్యాంసుందర్, దూదల కిరణ్, తుమ్మ వెంకటేశ్వర్లు, శివ, రాజు, నాగబాబు, రామకోటి, భువనగిరి శ్రీకాంత్, మహేష్, కొయ్యడ శీను, బంధుగుల శ్రీధర్, బొమ్మిడి రమాకాంత్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకురాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామీణ నియోజకవర్గాలలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు

- రాష్ట్ర ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్
- కలెక్టర్లతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష



కొత్తగూడెం మార్చ్ 13 నవభూమి ప్రతినిధి: యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా గ్రామీణ నియోజకవర్గాలలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను (ఏటీసీ) ఏర్పాటు చేయాలని సంకల్పించిందని ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్ వెల్లడించారు. గురువారం ఆయన జిల్లా కలెక్టర్లతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే రాష్ట్రంలో 70 ఏటీసీ కేంద్రాల నిర్మాణాలు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. ఇదే తరహాలో ఐటిఐ, ఏటీసీ సెంటర్లు లేని ప్రతి గ్రామీణ ప్రాంత అసెంబ్లీ సెగ్మెంట్ లో కనీసం ఒకటి చొప్పున అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఏటీసీ సెంటర్ల నిర్మాణానికి అనువైన ప్రదేశం, స్థలాన్ని గుర్తిస్తూ సమగ్ర వివరాలతో కూడిన నివేదికలను త్వరితగతిన సమర్పించాలని కలెక్టర్లకు సూచించారు. రాష్ట్రంలో సుమారు 45 ఏటీసీ కేంద్రాలను గ్రామీణ ప్రాంత నియోజకవర్గాలలో నెలకొల్పాలని ప్రభుత్వం నిర్దేశించిందని అన్నారు. కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ అశ్వరావుపేటలో ఐటిఐ స్థాపనకు స్థల గుర్తింపు ప్రక్రియ పూర్తి అయిందని తెలిపారు.గుర్తించిన స్థలం రహదారికి దగ్గరలో ఆర్టీసీ రవాణా సౌకర్యం కూడా ఉందని, దగ్గరలో పరిశ్రమలు కూడా ఉన్నాయని, ఐటిఐ స్థాపనకు అన్ని రకాల అనువైన స్థలాన్ని గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. రాష్ట్రంలోనే అశ్వరావుపేట ఆయిల్ ఫామ్ కు హబ్ గా ఉందని, వ్యవసాయ కళాశాల కూడా ఉన్నందున ఐటిఐ కళాశాలలో వ్యవసాయానికి సంబంధించి కోర్సులు ప్రవేశపెట్టడం ద్వారా విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కలెక్టర్ సూచించారు. దానికిగాను ఏ కోర్సులు ప్రవేశపెట్టడం ద్వారా విద్యార్థులకు ఎక్కువ లాభం చేకూరుతుందో తగిన నివేదికల సమర్పించాలని ప్రిన్సిపల్ సెక్రటరీ సంజయ్ కుమార్ కలెక్టర్ కు సూచించారు.ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ పాల్గొన్నారు.

# టిఎస్ టిటిఎఫ్ ఇల్లెందు మండల నూతన కమిటీ ఎన్నిక






**ఇల్లెందు టౌన్ మార్చి 13 నవభూమి ప్రతినిధి:** ఇల్లెందు మెయిన్ రోడ్ ఉన్నత పాఠశాల యందు జరిగిన తెలంగాణ స్టేట్ ట్రైబల్ టీచర్ ఫెడరేషన్ సమావేశం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు భూక్యా మోహన్ గారి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, బానోతు వీరు నాయక్, రాములు నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయులకు పిఆర్సి వెంటనే ప్రకటించాలని, పెండింగ్లో ఉన్న కరువు భత్యం వెంటనే ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎన్నో ఏళ్లుగా పేరుకుపోయిన ఉద్యోగ ఉపాధ్యాయుల బకాయిలను వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఐటిడిఏ ఆశ్రమ పాఠశాల పరిధిలో పనిచేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు భాషా పండితుల పోస్టులు అప్గ్రేడ్ చేసి వారికి పదోన్నతులు కల్పించాలి. కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలో రెగ్యులర్ పోస్టులు వెంటనే మంజూరు చేయాలని, కులగణన సర్వే నందు పనిచేసిన ఉపాధ్యాయులకు గౌరవ వేతనం వెంటనే మంజూరు చేస్తూ, వారికి సిసిఎల్ మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఏజెన్సీ ప్రాంతంలో అన్ ట్రైన్డ్ గా నియామకము పొందిన ఉపాధ్యాయులకు నియామకపు తేదీ నుంచి సర్వీస్ పరిగణలోకి తీసుకొని పదోన్నతులు కల్పించాలి. ఇల్లందు మండల కమిటీ ఏర్పాటుతో పాటు క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇల్లెందు మండల విద్యాశాఖ అధికారి స్వామి, టిఎస్ టిటిఎఫ్ రాష్ట్ర సహా అధ్యక్షులు లావుడియా రామదాస్, రాష్ట్ర కోశాధికారి శ్యామ్లాల్, రాష్ట్ర కార్యదర్శి బిక్షపతి, ఖమ్మం జిల్లా అధ్యక్షులు భూక్యా మంగ్యా నాయక్, కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, ఇల్లెందు మండల అధ్యక్షులు రాజు, ప్రధాన కార్యదర్శి శ్రీను, టేకులపల్లి మండల ప్రధాన కార్యదర్శి సురేష్, జిల్లా నాయకులు లక్ష్మణ్, నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు సత్తులాల్, ఉపాధ్యాయులు వినోద్, కాంతారావు తదితరులు పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**పరిగి,మార్చి 13 ( నవభూమి )** వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని మోత్కూరు గ్రామానికి చెందిన సండి ధన్రాజ్ రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు. విషయం తెలుసుకున్న హైకోర్టు న్యాయవాది కడుమూరు ఆనంద తను అందుబాటులో లేకున్నా తమ అనుచరుల ద్వారా 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గూద కృష్ణయ్య,గునిగారి అంజయ్య మాజీ సర్పంచి సారంగి పెంటయ్య,గూడా మొగులయ్య సిద్ధి చంద్రయ్య గునిగారి చంద్రయ్య గట్టు వెంకటేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# అద్దంకి దయాకర్ ఎమ్మెల్సీగా ఏకగ్రీవం పట్ల బుడగం శ్రీనివాస్ హర్షం

**భద్రాచలం మార్చి 13 నవభూమి ప్రతినిధి:** ఉద్యమకారుడు, కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ కి ఎం.ఎల్.సి గా ఈరోజు ఏకగ్రీవం కావడం పట్ల హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు టి పి సి సి సభ్యుడు బుడగం శ్రీనివాస్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాలు గా పార్టీ కోసం కష్టపడుతు, అధికార ప్రతినిధి హోదాలో పార్టీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు గాను వివిధ మాధ్యమాల ద్వారా తన గళాన్ని విప్పిన అద్దంకి దయాకర్ కి ఎం ఎల్ సి ఇవ్వడం హర్షించదగ్గ విషయం అని,పార్టీ సిద్ధాంతాలను నమ్ముకుని, పార్టీ కి విధేయుడిగా ఉంటు ఇటు ప్రజల్లో అటూ పార్టీ లో మంచి గుర్తింపు తెచ్చుకున్న నాయకుడుగా అద్దంకి దయాకర్ అనతి కాలంలోనే ప్రజల మన్ననలు పొందడం విశేషమ్ అని అన్నారు. అదే విధంగ అనేక సార్లు అధిష్టానం అధేశాల మేరకు వేరే అభ్యర్ధికి సీట్ల సార్ధుబాటూ కోసం తన టికెట్ ని కూడా త్యాగం చేసిన అద్దంకి దయాకర్ కు ఈరోజు పార్టీ గుర్తించి గౌరవించడం పట్ల, పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు యెప్పటికైనా సముచిత స్థానం దక్కుతుంధనే ఆశాభావాన్ని పెంపొందించిన సిఎం రేవంత్ రెడ్డి గారికి మరియు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బోగల శ్రీనివాసరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సరెల్ల నరేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బలుసు సతీష్, కోటేష్, కృష్ణా రెడ్డి, సరెళ్ళ వెంకటేష్, రాగం సుధాకర్, ప్రసన్న తదితరులు ఉన్నారు.









# టీఎజిఎస్ ఆధ్వర్యంలో డీకే అరుణ దిష్టిబొమ్మ దగ్ధం

- ఆదివాసీలకు నష్టం చేస్తామంటే చూస్తూ ఊరుకునేది లేదు
- టిఏజిఎస్ జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య



**భద్రాచలం మార్చి 13 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణం పాల కేంద్రం వద్ద జరిగిన సమావేశంలో పార్లమెంట్ సమావేశంలో ఎంపీ డి.కే అరుణ మాట్లాడుతూ బోయ వాల్మీకిలను తెలంగాణ రాష్ట్రంలో ఎస్టీ జాబితాలోకి కలపాలని మాట్లాడడం, దీనికి నిరసనగా తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో భద్రాచలం పాల కేంద్రం నందు నిరసన తెలిపి ఎంపీ డి.కే అరుణ దిష్టి బొమ్మ దగ్ధం చేసారు. అనంతరం పట్టణ అధ్యక్షులు సోయం జోగారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ వాల్మీకి బోయాలను ఎస్టీ జాబితాలో కలపాలని బిజెపి ఎంపీ డీకే అరుణ పార్లమెంట్ సమావేశాల్లో మాట్లాడిన మాటలు వెనుకు తీసుకోవాలని లేదంటే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆదివాసీల అందరినీ ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఖబర్దార్ డీకే అరుణ అని హెచ్చరిక చేశారు. ఇప్పటికే ఉన్న ఆదివాసీల హక్కులు ఉన్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎటువంటి ఉద్యోగ ఉపాధి ఇవ్వక అనేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. అట్లాంటిది మళ్లీ ఓ కొత్త కులాలను వాల్మీకి బోయాలను ఎస్టీ జాబితాలో కలిపితే భవిష్యత్తు బిజెపి పార్టీకి ఆ ప్రజాప్రతినిధులకు మనుగడ ఉండదని హెచ్చరించారు. ఎటువంటి తెగ సాంప్రదాయం లేని వారిని కలపడం సరికాదని మేము గత టిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో చేలప కమిషన్ ఏర్పాటు చేసిన అప్పుడు కూడా భద్రాచలం ఐటిడిఎ పరిధిలో ఏర్పాటుచేసిన మీటింగ్ లో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం కలపొద్దని చెల్లప్ప కమిషన్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఆనాడు ఆయన మాట్లాడుతూ వాల్మీకి బోయాలను మీ తెగ సాంప్రదాయం ఏంటి అని అడిగినప్పుడు వాళ్ల చెప్పలేని పరిస్థితి వారు మాట్లాడుతూ మాకు ఎటువంటి తెగ సాంస్కృతి సాంప్రదాయాలు లేవని మేము అడవికి వెళ్లి వేటాడి అమ్ముకోవడమే మా సంప్రదాయం తెగ గోత్రాలు లాంటివి ఏమీ లేవు అని చెప్పడం జరిగింది. చెల్లప్ప కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ ఎస్టి తెగ అంటేనే సంస్కృతి సాంప్రదాయాలు పండగలు కట్టుబాటులు ఉంటాయని మీ వాల్మీకి బోయలకు ఎటువంటి సంస్కృతి సాంప్రదాయాలు ఆచారాలు లేకుంటే మీరు ఎట్లా ఎస్టీ తెగకు చెందుతారని ఆనాడు ఆయన చెప్పారు. అట్లాంటిది మళ్లీ ఎంపీ డీకే అరుణ పార్లమెంట్ సమావేశంలో మాట్లాడడం ఆదివాసీలకు తీవ్ర ద్రోహం చేసినట్టేనని విమర్శించారు. ఆదివాసీలందరూ ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని ప్రతి గ్రామంలో డీకే అరుణ దిష్టిబొమ్మలను తగలబెట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాచలం పట్టణ కార్యదర్శి కుంజా శ్రీను, తుష్టి సుబ్బారావు, కుంజా విజయ, రవ్వ సారిక, మడకం జోగారావు, కొర్స రవి,కె. చంద్ర ప్రసాద్, కోడి నాగేంద్ర, ఎస్ దేవరాజ్, మనోజ్ కుమార్, నందకిషోర్, జి. పండు తదితరులు పాల్గొన్నారు.